

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,30 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం

# ముందుకు పరుగులు

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో సోమవారం గ్రామ ప్రజలు, కూటమి నాయకులతో కలసి రూ.20 లక్షలతో సిసి రహదారులను రాష్ట్రగృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు.గ్రామస్తులు టపాసులు పేల్చి, పూలమాలలు వేసి మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రికొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమంకార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయని, ప్రజాఆశయాలు అనుగుణంగా ప్రజాపాలన విజయవంతంగా సాగుతుందన్నారు. గొల్లపల్లి గ్రామం అంటే నాకు ఎంతో ఇష్టమని గ్రామ అభివృద్ధికి, సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. మాట ఇచ్చిన ప్రకారం డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, ప్రపంచ రికార్డు స్థాయిలో అపాయింట్మెంటు ఆర్డర్లు అందజేశామన్నారు. సామాజిక పింఛన్లు రూ 4 వేలు, దివ్యాంగులు పింఛన్లు రూ 6 వేలు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు రూ 10 వేలు, మంచానికే పరిమిత మైన వారికి రూ15 వేలు చొప్పున పెన్షన్లను అందించడం కూటమిప్రభుత్వంతోనేసాధ్యమనితెలిపారు. అన్నా క్యాంటీన్లలో రూ 15 రూపాయిలకే మూడు పుటలూ భోజనం అందజేయడం ద్వారా రాష్ట్రంలో ప్రతి రోజూ సుమారు2.50 లక్షలకుపైగా పేదవారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.రైతాంగానికిఒక సంవత్సరానికి రూ 20 వేలు పెట్టుబడి సాయంగా మొదటి విడతలో రూ.7వేలు అందచేశామని అన్నారు. కుటుంబంలో ఎంత మంది

- తరువాయి 2లో..

## పిజిఆర్ఎస్ దరఖాస్తులుకు

# నాణ్యమైన పరిష్కారం

**- 231 దరఖాస్తులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులు మరల రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రసెల్వితో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఏలూరు ఆర్డిఓ యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, డిఆర్డిఏ పీడీ విజయరాజు,సర్వేశాఖఏడిఅన్సారీ,అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి231 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అందిన దరఖాస్తులనుపరిష్కరించినతరవాత దరఖాస్తుదారులతో పరిష్కార విధానంపై మాట్లాడి వారి సంతృప్తి స్థాయినితెలుసుకోవాలనితహసీల్దార్లను ఆదేశించారు.

**- అందిన దరఖాస్తులలో కొన్ని -** గుండుగొలనుకు చెందిన వట్టి శ్యాంబాబు తాను ఒక వ్యక్తి దగ్గర 90వేలు రుణం చేశానని గత రెండు నెలల నుంచి రుణం చెల్లించకపోవడంతో తన తాను ఒక వ్యక్తి దగ్గర 90వేల రూపాయలు రుణం చేశానని, గత రెండు నెలల నుంచి రుణం చెల్లించకపోవడంతో తన మూడు లక్షల రూపాయల స్థలాన్ని వారి పేరుమీద తనఖా చేయాలని బెదిరిస్తున్నారని తనకు న్యాయం చేయాలని కోరాడు. దీనిపై విచారణ చేసి నివేదిక సమర్థ్యం చాలానే

- తరువాయి 2లో..

## పిజిఆర్ఎస్ అర్జీలు

# మళ్లీ రాకుండా పరిష్కరించాలి

**- ఫిర్యాదుదారులతో మాట్లాడి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,పిజిఆర్ ఎస్ వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లాలోపలుప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.

**- అందిన దరఖాస్తులలో కొన్ని ఈ విధంగా -**కాళ్ల మండలం జక్రం గ్రామానికి చెందిన కల్లేపల్లి చంటి రాజు అర్జీని సమర్పిస్తూ, తాను, నా భార్య కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, తాను వృద్ధాప్య పింఛనుకు దరఖాస్తు చేసుకున్నప్పటికి మంజూరు కాలేదని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.తాడేపల్లిగూడెంకు చెందిన వెలుగుర్తి పద్మ అర్జీని సమర్పిస్తూ,

- తరువాయి 2లో..

# కరూర్ ఎన్డీయే బృందంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**- 8 మంది ప్రతినిధులలో 6గురు బిజెపి,ఒకరు శివసేన,మరొకరు టిడిపి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తమిళనాడు రాష్ట్రం కరూర్‌లో టీవీకే పార్టీ ర్యాలీ సమయంలో తొక్కిసలాట జరిగి భారీగా ప్రాణనష్టం జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి, పరిస్థితులను పరిశీలించడానికి ఎన్డీఏ తరపున ఒకప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు చోటు కల్పించారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించిన 8 మంది సభ్యుల ఈప్రతినిధి బృందంలో 6గురు బీజేపీకి చెందినవారు కాగా, ఇద్దరే ఇతర పార్టీల సభ్యులు. ఈ ఇద్దరిలో ఒకరు శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే కాగా,రెండవ వ్యక్తి టీడీపీ ఎంపీ కావడం విశేషం.బీజేపీ ఎంపీ హేమ మాలిని కన్వీనర్‌గా, ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో సహామరో ఏడుగురు సభ్యులుగా ఏర్పాటు చేసిన ఈబృందం ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి, బాధిత కుటుంబాలను కలిసి, కేంద్రానికి నివేదిక సమర్పిస్తుంది.

- తరువాయి 2లో..

# పాలపర్తి శ్రీధర్‌కి పద్మభూషణ్ గుర్రం జాషువా

## 'కవి కోకిల' పురస్కారం

**విజయవాడ /నర్సాపురం,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారిగా విధులను నిర్వహిస్తున్న పాలపర్తి శ్రీధర్ కు గుర్రం జాషువా కవి కోకిల పరిష్కారం లభించింది. ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీద అవార్డు అందుకున్నారు.గత 40 సంవత్సరాల నుండి వీరు చేస్తున్న సేవలు భాగంగా వివిధ ప్రక్రియ వేదాలను అనుసరించి సుమారు 75 కి పైగా రచనలు చేశారు. ఈయన రచనలపై రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ తరపట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పరిశోధన చేశారు.మరోసారి శ్రీధర్ ప్రతిభను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదివారం విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్



- తరువాయి 2లో..

# సీతారామస్వామి ఆలయ ఛైర్మన్‌గా గణేశ్వరరావు





**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని కొప్పర్రులో గ్రామంలో గల శ్రీ సీతారామ స్వామి ఆలయ ఛైర్మన్‌గా పోలిశెట్టి గణేశ్వరరావు సోమ వారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు సీహెచ్ అప్పారావు, ఆర్. శ్రీను, డి.గంగమ్మ, ఆర్. నాగలక్ష్మి, ఎ. వీర వెంకట సత్యనారాయణ, డి. రామ లక్ష్మి,ఎం. వెంకటసత్య నారాయణ పాలకవర్గ సభ్యులచే ఈవో రామచంద్ర కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ కొత్త కమిటి నీ అభినందించారు. ప్రమాణ స్వీకారానికి హాజరైన నాయకర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వీరిని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చినిమిల్లి సత్యనారాయణ రావు, పోలిశెట్టి శ్రీనివాస్, రావూరి సురేష్‌కుమార్, కోటిపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్,** అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలిదిండి మండలంలోని గురవాయపాలెం గ్రామంలో రామాలయం వద్ద వేంచేసియున్న కనకదుర్గమ్మ అమ్మవారి ఎనిమిదవ రోజు సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారికి గ్రామంలోని మొత్తం 50 మంది మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. పూజ అనంతరం గ్రామ సర్పంచ్ ఉమామహేశ్వరరావు భార్య లత పూజలో పాల్గొన్న మహిళలందరికీ జాకెట్ ముక్క తాంబూలం ఇచ్చి సత్కరించారు. చదువుకునే విద్యార్థుల అందరికీ పెన్నులు నోట్ బుక్స్ పంచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీదేవి నవ రాత్రుల మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో నిక్కు రజిని, బత్తిన లత, బత్తిన గంగాభవాని, బత్తుల లీలావతి తదితరులు పాల్గొన్నారు.



## పాలపర్తి శ్రీధర్‌కి పద్మభూషణ్ గుర్రం జాషువా 'కవి కోకిల' పురస్కారం

మొదటిపేజి తరువాయి

ప్రాంగణంలో గల పింగళి వెంకయ్య సమావేశ మందిరము నందు పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యములలో రాష్ట్ర పర్యటన సాంస్కృత సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గ సాంస్కృత సుజాత్మిక సమితి వైస్ పర్సన్ పోడపాట తేజస్వి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మి కళా రత్న పాలపర్తి రాష్ట్రస్థాయి పద్మభూషణ్ గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రచించిన ముక్తి కంటే పద్య శతకమును కందుల దుర్గేష్ అభినందించారు. వీరికి ఈ అవార్డు రావటం పట్ల కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రిడాక్టర్ నిమ్మల రామానాయుడు,రాజ్యసభ సభ్యులు పాకాల సత్యనారాయణ, నరసాపురం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,రాష్ట్ర సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు అభినందించారు.

# 3 నుండి యుబిఐచే స్వయం ఉపాధి శిక్షణ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సత్రంపాడులో అక్టోబరు 3వ తేదీ నుండి 13 రోజుల పాటు సిసి టి.వి., కెమెరా మరమ్మతులు 13 రోజులు (పురుషులకు,మహిళలకు), జ్యూట్ బ్యాగ్స్ 13 రోజులు (మహిళలకు), ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ యం.ఫణి కిషోర్ తెలిపారు. వయస్సు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వారు అర్హులన్నారు. శిక్షణా సమయంలో భోజనం,హాస్టల్ వసతి పూర్తిగా ఉచితమని, శిక్షణ పూర్తి చేసిన వారికి ఉచితంగా టూల్ కిట్టు ఇస్తారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు బ్యాంకు నుండి సర్టిఫికెట్ ,అర్హులైన అభ్యర్థులకు ముద్రలోనుకు సిఫార్స్ చేస్తామన్నారు. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9948565256, 9502723561 నంబర్లను సంప్రదించవచ్చున్నారు.

# వీధి వ్యాపారుల స్వయం సమృద్ధికి ప్రభుత్వాల సహకారం



ఏలూరు,మేజర్ న్యూస్ : చిరువ్యాపారాలు చేసే వీధి వ్యాపారుల స్వయం సమృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివిధాలా సహకారం అందిస్తున్నాయని ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమంలో భాగంగా ఫుడ్ వెండర్స్‌కి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఒక్కో వ్యాపారికి 15వేల రూపాయల ఆర్థిక సాయం అందించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామన్నారు. కొందరు వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీల పేరుతో పేద వ్యాపారుల రక్తాన్ని పీల్చేస్తోన్న సంఘటనలు అధికమైన దృష్ట్యా ప్రభుత్వాలు ఈ తరహా నిర్ణయాలు చేయడంతో పాటూ, వ్యాపారులకు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఆర్థిక సాయం అందిస్తోన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచు కోవాలన్నారు.

అనంతరం వైద్య పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం ముందుకు పరుగులు

మొదటిపేజి తరువాయి

పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామన్నారు. మత్స్య కారులకు రూ.20 వేలు అందజేశామని, దీపం పథకం–2 ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ దరఖాస్తులుకు నాణ్యమైన పరిష్కారం

మొదటిపేజి తరువాయి

పోలీస్ అధికారులు కలెక్టర్ ఆదేశించారు. ఆగిరిపల్లి కి చెందిన షేక్ జాన్ బాషా తన భూమికి ఆగిరిపల్లి కి చెందిన షేక్ జాన్ బాషా తన భూమికి రీసర్వే చేయాల్సిందిగా అధికారులను కోరినప్పటికీ ఇంతవరకు రీసర్వే, తన భూమికి రీ సర్వే చేయాల్సిందిగా కోరారు. సదరు భూమికి వెంటనే రీ సర్వే చేయాల్సిందిగా మండల సర్వేయర్ ను కలెక్టర్ ఆదేశించారు. కైకలూరు మండలం ఆటపాక కు చెందిన ముంగర రాజు తన దరఖాస్తులో తన తమ్ముడు తన ఇంట్లో దౌర్జన్యంగా చొరబడి ఉంటున్నాడని తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు పెదవేగి మండలం కూచంపూడి కి చెందిన సాయన పెద్దరాజు తన దరఖాస్తులో తన తండ్రి వారసత్వం గా వచ్చిన ఇంటిని తన సవతి తల్లి ఆక్రమించుకుని తన కుటుంబాన్ని బయటకి తరిమి వేసిందని తనకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ విషయంపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖాధికారులను ఆదేశించారు. బుట్టాయిగూడెంనకు చెందిన మడకం సరస్వతి తన దరఖాస్తులో తమ డ్వాక్రా సంఘంలోని సభ్యురాలు గొరిపర్తి ఝాన్సీ 60వేల రూపాయలు ఋణం చేసుకుని, ఋణం చెల్లించకుండా ఊరిలోంచి వెళ్లిపోయిందని చెప్పారు. సంబంధిత అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దెందులూరుకు చెందిన నల్లమిల్లి మోషే, జాలిపూడికి చెందిన తుపాకుల అప్పారావులు తమ ధరఖాస్తులలో తమకు ఎటువంటి భూములు లేనప్పటికీ తమ పేరుమీద పంట భూములున్నాయని ఆన్లైన్ లో వచ్చిందని, దీనికారణంగా తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదని, ఆన్లైన్ లో తమ పేరుమీద ఉన్న భూములలో తమ పేర్లు తొలగించాలని కోరారు. సంబంధిత తహసీల్దార్లను వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,ఎస్డీసీ దేవకీదేవి, ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం, ఆర్టీఓ డి.ఆర్.డి. ఏ. పీడీ విజయరాజు, సర్వే శాఖ ఏడి అన్సారీ, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలు మళ్లీ రాకుండా పరిష్కరించాలి

మొదటిపేజి తరువాయి

తన భర్త సూర్యారావు మొదటి భార్య కొడుకు వెలుగుర్తి వెంకటరావు తనను మోసం చేసి నా పేరు మీద ఉన్న ఇంటిని రాయించుకుని తనను బయట గెంటి వేశాడని తన ఇల్లు తనకు ఇప్పించాలని కోరారు. అత్తిలి కి చెందిన వి.నాగమణి అర్జీని సమర్పిస్తూ, తనకు 33 సెంట్లు భూమి ఉందని రిసర్వేలో 31 సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని, 2 సెంట్లు భూమి తగ్గిందని తిరిగి సర్వే చేసి తనకు రావలసిన రెండు సెంట్లు భూమి ఇప్పించాలని కోరారు. ఎల్.ఎన్ పురం గ్రామానికి చెందిన ఎడవల్లి పెద్దులు అర్జీని సమర్పిస్తూ, గత సంవత్సరం అనారోగ్య కారణంగా తన ఎడమ కాలు క్రింది భాగం పూర్తిగా తొలగించారని, ప్రస్తుతం ఎక్కడికి వెళ్ళలేని పరిస్థితుల్లో ఉన్నానని, తను, తన భార్య ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని తనకు వికలాంగు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. అత్తిలి మండలం అత్తిలి శివారు బొండవారి పాలెం కు చెందిన వైట్ల సూర్య వేణి అర్జీని సమర్పిస్తూ, తనకు వారసత్వంగా రెండు ఎకరాలు భూమి వచ్చిందని రీ సర్వేలో 1 ఎకరం 94 సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని, రీ సర్వే చేసి తనకు రావలసిన 6 సెంట్లు భూమి ఇప్పించాలని కోరారు. ఆకివీడు మండలం, ఆకివీడుకు చెందిన కోకరాల నీలవేణి అర్జీని సమర్థిస్తూ, తన భర్త 2019లో మరణించారని ఇప్పటివరకు ఎటువంటి పింఛను మంజూరు కాలేదని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా నని తనకు వితంతు పింఛను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పిజిఆర్ఎస్‌కు 60 ఫిర్యాదులు





**– సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ నిర్వహించారు. ప్రజలు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్–డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులుచేయాలనుకునేవారు https://meekosam.ap.gov.inవెబ్‌సైట్ ను ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్–ఫ్రీ నెంబర్‌ను సంప్రదించ వచ్చని తెలియజేశారు. 60 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు ,మోసపూరిత లావాదేవీలకు సంబంధించిన ఎక్కువ పిర్యాదులు అందినవి, ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను సమర్పించవలసినదిగా క్రింది అధికారులకు తగిన సూచనలు సలహాలు ,ఆదేశాలు ఇచ్చారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా ఉద్యోగాల ఇప్పిస్తామని చెప్పి నమ్మించి మోసాలు చేసే వారి పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆన్లైన్లోలోన్లు ఇప్పిస్తామని చెప్పి మీతో ముందుగా డబ్బులు కట్టించుకుని మిమ్మల్ని మోసం చేస్తే సైబర్ నేరాలకు పాల్పడే వారితో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఎవరైనా సైబర్ క్రైమ్ గురైతే వెంటనే ఎడల 1930కు సమాచారం అందించాలని కోరారు. వచ్చిన ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంఘం వారు ఏర్పాట్లు చేశారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



**కామవరపుకోట /జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** షెడ్యూల్ తెగలకు చెందిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మగారాన్ని నిర్మించడానికి అభ్యంతరం తెలిపిన వారిపై పరుష పదజాలంతో దూషించడాన్ని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు టీవీఎస్ రాజు తీవ్రంగా ఖండించారు. కామవరపుకోటలో ఆయన సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో శాసనసభ్యులు బాలరాజు సభ్య సమాజంలో ప్రజలతో, ప్రతిపక్షాలతో సంయమనంతో మాట్లాడటం నేర్చుకోవాలని హితవు పలికారు. పోలవరం నియోజకవర్గం షెడ్యూల్ తెగకు కేటాయించినప్పటి నుండి కణితి రాములు,పూనెం సింగన్న దొర, రసపుత్ర నాగభూషణం లాంటి వారందరూ షెడ్యూల్ చెందినవారు,శాసనసభ్యులుగా అందరి అభిమానాన్ని పొంది వారి పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్నవారు అని, వారిని చిర్రి బాలరాజు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెంలో ఆయుధ కర్మగారం నిర్మిస్తే పోలవరం నియోజకవర్గంలోని గిరిజనులాంతా అభివృద్ధి చెందినట్లు ఎలా అవుతుందని టీవీఎస్ రాజు ప్రశ్నించారు.

## మహిళలే కుటుంబానికి ఆధారం : టిడిపి అధ్యక్షులు వేణు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మహిళలే కుటుంబానికి ఆధారామని మండల టిడిపి అధ్యక్షులు నక్కనబోయిన వేణు అన్నారు. మండల పరిధి ఈదర గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్వస్తి నారి –స్వశక్తి పరివార్ అభినాయ్ వైద్య శిబిరాన్ని వేణు ప్రారంభించారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం అక్టోబర్ 2 వరకు స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభినాయ్ శాఖ ద్వారా కార్యక్రమాలు జరుగుతాయని, ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈదర గ్రామ సర్పంచ్ దొండపాటి అనిత ఏసుపాదం మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య భద్రత కోసం వివిధ పథకాలు ప్రవేశపెడుతు న్నాయని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ ,అంగన్వాడి వర్కర్స్ ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డా॰నరేంద్ర కృష్ణ, ఈదర పిఎసిఎస్ చైర్మన్ కోటగిరి మోహన్ బాబు,శోభనాపురం పిఎసిఎస్ చైర్మన్ నలజాల హరిబాబు,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జి. శ్రీనివాసరావు బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ జి ఆర్ కె రంగారావు, నరసింగపాలెం పిఎసిఎస్ చైర్మన్ పొన్నం వెంకట రామచంద్ర రావు, కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 2 కె రన్




జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: ప్రతిరోజు వ్యాయామం చేసి ఆహారపు అలవాట్లు మార్చుకుంటే గుండె సంబంధిత వ్యాధులు దరి చేరవని ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ వేణు అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్అసోసియేషన్ సభ్యులు పలువురు వాకర్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండె వైద్య నిపుణులు డాక్టర్ వేణు మాట్లాడుతూ ప్రస్తుత బిజీ జీవితంలో ఫాస్ట్ ఫుడ్ కి అలవాటు పడి మన ఆరోగ్యంతో పాటు మన గుండెను కూడా పాడు చేసుకుంటున్నామని అన్నారు. చిన్న వయసులో కూడాహార్ట్ఎటాక్‌లు రావడం బాధాకరమన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా ఒక అరగంట సమయం కేటాయించి వ్యాయామం చేయ్యాలన్నారు.

## ఐనపర్రు వైద్య శిబిరంలో 184 మందికి వైద్య సేవలు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తగా నిర్వహిస్తున్న స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మండలంలోని ఐనపర్రు గ్రామంలో నిర్వహించినట్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ ఖాన్ సాహెబ్ చెప్పారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకి వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు, స్త్రీలకు కేన్సర్ పరీక్షలు,కిషోర బాలికలకు రక్త పరీక్షలు, క్షయ వ్యాధి, సాధారణ అనారోగ్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో 184మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ద్వారంపూడి సుబ్బిరెడ్డి, కూటమి నాయకులు వెలగల వేణుగోపాలరెడ్డి, వెలగల వెంకటరెడ్డి, వెలగల బాపిరెడ్డి, వెలగల శ్రీనివాసరెడ్డి,హెల్త్ సూపర్వైజర్లు మూర్తి, మంగతయారు,ఎమ్ ఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎమ్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశాకార్యకర్తలు, సచివాలయం కార్యదర్శి తానేటి సమూయేలు, సచివాలయ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## 18 వరకు జిఎస్‌టి పై అవగాహన సదస్సులు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్ అవగాహన సదస్సులు ఈ నెల 29నుండి అక్టోబర్ 18వరకు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు.కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి వలన విక్రయదారులుతో పాటు వినియోగదారులు లాభపడ తారని అన్నారు.అనంతరం నిత్యావసర సరుకుల వినియోగం జి ఎస్ టీ ప్రాధాన్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్‌పిడీఓ సిబ్బంది, రేలంగి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోదావరి నదిలోకి వెళ్ళరాదని ఆర్‌డిఓ (ఇన్చార్జ్) ఎం.ముక్కంటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదిలో మొదటి హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదని, అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# త్వరలో పెట్రోల్ బంక్ ప్రారంభం -74 టన్నుల యూరియా పంపిణీ

**– సొసైటీ మహాజన సభ లో చైర్మన్ ఘంటా మాధవరావు వెల్లడి**



**కామవరపుకోట/జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** కామవరపుకోట సొసైటీ సర్వసభ్య సమావేశం స్థానిక సొసైటీ ఆవరణలో సంఘ చైర్మన్ ఘంటా మాధవరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాజనసభలో సంఘ సెక్రెటరీ ఆడిట్ రిపోర్ట్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఘంటా మాధవరావు మాట్లాడుతూ నేను చైర్మన్ గా పదవి చేపట్టిన 40 రోజులలో శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ సహకారంతో డిసిసిబి,చైర్మన్ గన్ని వీరాంజనేయులు 2 కోట్లు రుణం మంజూరు చేశారన్నారు. గత మూడు సంవత్సరాలుగా మూతబడి ఉన్న పెట్రోల్ బంక్‌ను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో నిలిపివేయబడిన ఎరువుల వ్యాపారాన్ని తిరిగి మొదలుపెట్టి కూటమి ప్రభుత్వ సహకారంతో 74 టన్నులు యూరియా రైతులకు అందించడం జరిగిందన్నారు. సొసైటీ తరఫున పురుగు మందుల వ్యాపారం ప్రారంభిస్తున్నామన్నారు. నూతన భవన నిర్మాణానికి మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ విధంగా సొసైటీ వ్యాపార కార్యకలాపాలు పెంచి అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మహాజనసభలో రైతులు సంఘ సభ్యులు ఇచ్చిన సలహాలను స్వీకరించి తదనగుణంగా సంఘ అభివృద్ధి కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు ఘంటా సత్యంబాబు,ఘంటా సుధీర్ బాబు,కిలారు సత్య నారాయణ,షేక్ వలి,మున్నంగి శ్రీనివాసరావు,జోనుబోయిన నారాయణరావు,పదిలం సత్య నారాయణ, చవల రామాంజనేయులు, సొసైటీ స్టాఫ్, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# మహిళే కుటుంబానికి వెన్నెముక





**- మహిళా ఉద్యోగినిలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి**
**- 17 నుండి నేటి వరకు 3,158 వైద్య శిబిరాలు**
**:1,05,425 మందికి పరీక్షలు**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యంతమైన మహిళ ద్వారా బలమైన కుటుంబం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం భీమవరం కలెక్టరేట్లో స్వస్థనారి - సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా మహిళా ఉద్యోగినిలు కోసం ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆరోగ్యం అంతమైన మహిళ ద్వారా బలమైన కుటుంబాలు ఏర్పడుతుందని, ఆర్థిక అభివృద్ధితో పాటు, పిల్లలు కూడా మంచివిద్యను నేర్చుకోవడానికి తోడ్పడు తుంద న్నారు. స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నేటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 1లక్ష 5 వేల 425 వైద్య పరీక్షలను పూర్తి చేయడం జరిగిందన్నారు.వీటి ద్వారా 249 మంది మహిళలలో క్యాన్సర్ నిర్ధారణ జరిగిందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధవహిస్తూ స్వస్థ నారి -సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంద న్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి మాట్లాడు తూ స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమం సెప్టెంబర్ 17న ప్రారంభించడం జరిగిందని, అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలను నిర్వహించి స్త్రీలకు స్క్రీనింగ్ టెస్ట్ లను నిర్వహించడం జరు గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నా రాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, ఐసిడియస్ పిడి డి.శ్రీలక్ష్మి, ఎన్టీఆర్ భరోసా డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, డిఐఓ డాక్టర్ దేవ సుధాలక్ష్మి, జిల్లా టీబి, లెప్ట్ సి నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.రవిబాబు, డిపిఎమ్ఓ ధనలక్ష్మి, డిప్యూటీ డెమో ప్రభా కర్ రెడ్డి, డిప్యూటీ హెచ్ఇవో వి ఎస్ ఆర్ కె కుమారి, వివిధ విభాగాల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కలు, వైద్య సిబ్బంది,పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి : సీపీఐ డిమాండ్



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** గోదావరి వరదలకు కుక్కునూరు మండలంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా.శ్యామల అధ్యక్షతన సోమవారం మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ వరదలతో ఏజెన్సీలో ప్రధానంగా పత్తి.మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం అన్నీ విధాలుగా వారిని ఆదుకోవాలని ఆయిన కోరారు.గత మూడు నెలల్లో ఐదు సార్లు వచ్చిన వరదలకు రైతులు పంటను సర్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు వరద పాలై నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే 41.15 కాంటూరు పరిధిలోనే కుక్కునూరు మండలాన్ని యూనిట్‌గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో ఏలూరు జిల్లా సమితి సభ్యులు ఐతా.సురేష్ బాబు, కుక్కునూరు సహాయ కార్యదర్శి కూరాకుల. బాబూరావు,గిరిజన సంఘం నాయకులు వరసా. పాపారావు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబ్జిని పరామర్శించిన వైసీపీ నేతలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యులు డాక్టర్. బాబ్జీ కుమారుడు డాక్టర్ అంజిబాబు ఇటీవలే స్వర్గస్తులైనారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలియ జేసిన న్యాయవాది వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి, కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంఛార్జి కర్రా జయ సరిత.ఈ కార్య క్రమంలో జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ. దేవారాజేష్ , వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రాపాక శివకుమార్ ,రామానుజుల చిన మధు,కుసుమ ఝాన్సిహేమలత, పసుపులేటి కుమారి పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# శక్తి వంతమైన కుటుంబ స్థాపనే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన మహిళలు శక్తివంతమైన కుటుంబ స్థాపనే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.బుట్టాయిగూడెంలోని క్లస్టర్ ఆసుపత్రిలో స్వస్థ్ నారి -సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు.ఫార్మసీ విభాగాన్ని తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు నల్లూరి కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబానికి పునాదిఅనితెలియజేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం బాగుంటుందని ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలియజేశారు.మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తే కుటుంబం అంతటిని ఆమె కాపాడు కుంటుందని వివరించారు. మహిళల శ్రేయస్సు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలుఅమలుచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ ఉచిత శిబిరాల ద్వారా గ్రామీణ గిరిజన ప్రాంతాలలోని మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వాల లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్ డెండెంట్ వసుంధర, పోలవరం నియోజకవర్గ బిజెపి నాయకులు కొండేపాటి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణమోహన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కరాటం శిరీష, కరాటం శ్రీకాంత్, కరిమికొండ శివాజీ, ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ కంగాల ఝాన్సీ,జి ఎస్ ఎన్ నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నడివీధి ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ప్రముఖులు



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని మొగల్తూరుశ్రీ శ్రీ నడివీధి ముత్యాలమ్మఅమ్మవారి పునఃప్రతిష్ట మహోత్సవం అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఆపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలియతిరాజా రామ్మోహన్ నాయుడు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ మర్యాదలతో అతిథులను సత్కరించింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురుభక్తులతోపాటు, జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు ఫలాలు సద్వినియోగం చేసుకోవాలి




**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ చలపతిరావు తెలిపారు. జీఎస్టీ తగ్గింపుపై అవగాహనా కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు సోమవారం నిర్వహించారు.ఈసందర్భంగా తహసిల్దార్ చలపతి రావు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ. సూపర్ సేవింగ్స్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకులు నుండి భారీ వాహనాల వరకు జీఎస్టీని తగ్గించిందని తెలియజేశారు. జీఎస్టీ తగ్గింపుతో ద్విచక్ర వాహనాలపై రూ.10 వేలు, కార్లపై లక్ష నుండి రూ.2 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చున్నారు. ఏ వస్తువుపై ఏధర తగ్గిందనే విషయాలపై ప్రజలు అవగాహన కలిగిఉండాలని అన్నారు.అక్టోబర్, 19వ తేదీ వరకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సివిల్ సప్లయ్ ఆర్ఐ పద్మ, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## 'దోమ' కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ నాయకులు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఉమ్మడి కృష్ణాజిల్లా కేడిసిసిబ్యాంక్ మాజీ డైరెక్టర్, మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దోమ కరుణాకర్ సోదరుడు దోమ చంద్రశేఖర్ రావు (శివ) కొద్ది రోజుల క్రితం మండల పరిధి నరసింగపాలెం గ్రామంలో తెల్లవారుజామున గుండెపోటుతో మరణించిగా సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సూరినేని అనిల్ బాబు, వైయస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షులు మల్లంపల్లి రవి శేఖర్, నరసింగపాలెం సర్పంచ్ పురుషోత్తం,వైఎస్ఆర్సిపి నాయకులు కంబాల ప్రదీప్, పెనుముచ్చు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సోమవారం ప్రభుత్వ ఏరియాఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, సిబ్బంది అందిస్తున్న సేవలు, అందు బాటులో ఉన్న వసతులు,పేషెంట్లకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈసందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు.ఈ ఆసుపత్రిలో మౌలిక వసతులు ఏర్పాటు చేశామని,ఎక్కువమంది వైద్య చికిత్సలు పొందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# అభయాంజనేయ స్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం





**– రాష్ట్ర మంత్రి పార్థసారథి,ఎమ్మెల్యేలు చింతమనేని,బడేటి**

**పెదపాడు,మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్లో సోమవారం ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులకు మంత్రి అభినందలు తెలిపారు. ముందుగా ఆలయ నూతన ధర్మకర్తల చైర్మన్, మండలి సభ్యులు,ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను అందజేసి, ఆంజనేయ స్వామి ఫోటో జ్ఞాపికను అందించి, ఆలయ ప్రధాన అర్చకులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు.

– అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు చింతమనేని,బడేటి

–పెదపాడు మండలం అప్పన్నవీడు లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ ,సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు సహా కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంతో ప్రఖ్యాతిగాంచిన అప్పన్న వీడు లోని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు మరింత కృషి చేయాలని భక్తులకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని, మరో ముఖ్య అతిథి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిని నూతన ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు శాలువాలతో సత్కరించి,తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గ ఇంచార్జీ చలమలశెట్టి రమేష్ బాబు, దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామ సీత, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి సహా పలువురు కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్య,సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్లకు 'బొరగం' అభినందనలు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్గా పదవి బాధ్యతలు చేపడుతున్న పెంద్యాల రమాదేవిని, ఏపిఈడబ్ల్యూఐడిసి చైర్మన్ కుప్పం రాజశేఖర్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ బొరగం శ్రీనివాసులు సోమవారం ఘనంగా సన్మానించారు.విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాలోలో పదవీ బాధ్యతలు చేపడుతున్న పెంద్యాల రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని కోరారు.ఆయన తోపాటు తెలుగుదేశం పార్టీ కొయ్యలగూడెం మండల ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ రవీంద్ర, మాజీ ఏఎంసీ చైర్మన్ పారెపల్లి రామారావు, కొయ్యలగూడెం మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర రాజు,కాకి లక్ష్మి, జారం చాందిని, పారేపల్లి పవన్, నిమ్ము జగదీశ్వరరావు తదితరులు ఉన్నారు.

# జంగారెడ్డిగూడెంలోని సమస్యలు పరిష్కారానికి కృషి







**– చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి ,కమిషనర్ కె.వెంకట రమణ వెల్లడి**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మునిసిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. కౌన్సిల్ హాలులో సోమవారం జరిగిన సాధారణ సమావేశానికి చైర్ పర్సన్ అధ్యక్షత వహించారు.కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య, కరుటూరి రమాదేవి,కంచర్ల గీతా కుమారి,దొంతు మాధవ రాజు,నేట్రూ సుబ్బలక్ష్మి, ముప్పాని అరుణ, మేక రమాదేవి,తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రధానంగా పారిశుధ్యం పట్టణంలో అంతంత మాత్రంగానే ఉందని సిబ్బందిని పెంచవలసి ఉందని అన్నారు. వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని ఆరోపించారు.కుక్కలు విపరీతంగా ఉన్నాయని పలువురినికరుస్తున్నాయని తెలిపారు.ఏలూరు రోడ్డు, అశ్వరావుపేట రోడ్డు, శ్రీనివాసపురం రోడ్డు అభివృద్ధి చేసి ప్రయాణికుల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని వార్డులలో శిలా ఫలకాలు నేటికీ ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా తుప్పలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయని విమర్శించారు. సమావేశంలో టిడిపి కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని గ్రేడ్ వన్ గా అప్ గ్రేడ్ చేయటానికి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ద్వారా రాష్ట్ర మంత్రి నారాయణ, రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్ లను కలిసి వినతి పత్రం అందజేశారని తెలిపారు.వారు తెలిపిన సమగ్రమైన సమాచారంతో ప్రభుత్వానికి కమిషనర్ ద్వారా పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

కౌన్సిలర్ వలవల తాతాజీ మాట్లాడుతూ బయనేరు రోడ్డున గల డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని, కొద్ది రోజుల్లోనే కార్తీక మాసం రాబోతుందని భక్తులు ఇబ్బందులు పడకూడదన్నారు.మునిసిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ పాలకవర్గంలో ప్రధాన రోడ్లు దాదాపు అన్ని అభివృద్ధి చెందాయన్నారు.కౌన్సిలర్‌లు ప్రస్తావించిన పలు సమస్యలపై కమిషనర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు. సమావేశంలో అజెండాలోని 33అంశాలను ఆమోదించారు. ఇంచార్జ్, ఏఈ రాజేష్,శానిటరీ ఇన్స్పెక్టర్,ఇంచార్జ్ దుర్గాప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌లో పాల్గొన్న నేతలు





**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఇన్నోవేషన్ ఎలక్ట్రానిక్ షాప్'ను సందర్శించి షాపు యాజమాన్యంతో జి యస్ టీ తగ్గిన తరువాత ఏ వస్తువుపై ఎంత రేట్ల తగ్గాయో వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.పలు నిత్యావసర షాపులను సందర్శించి, షాపు యాజమాన్యంతో పాటు కొనుగోలు దారులతో జీఎస్టీ రేట్ల వివరాలు, వాటి ప్రయోజనాలు గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు- ఏఎంసి చైర్మెన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ – మాజీ ఏఎంసి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, అధికారి అనంతరామావు, పొన్నాల నాగబాబు, శంకు భాస్కర్ నాయుడు, భూపతి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పాడ ఉమా మహేశ్వరరావు (నరేష్) తిరుమాని శశిదేవి, బొర్రా చిన్నాయమ్మ, బస్వాని నాగమణి, కొప్పాడి సత్యనారాయణ, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, ఉద్దగిరి అచ్చుతరమయ్య, బషీర్, తోట సత్యనదరావు, మల్లాడి మూర్తి, కోరాడ పాపారావు, బండారు ప్రసాద్,పావురాల దేశియ్య, దేవరపు సుబ్బారావు, నాట్ర నరేష్ లక్కు శ్రీను,సాకేటి రామారావు, జక్కం కాశీ, దాసరి సురేష్, తెలుగుదేశం–జనసేన–బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు త్వరగా పరిష్కరించాలి : ఆర్డీవో దాసిరాజు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వంపై నమ్మకంతో డివిజన్లోని పలు ప్రాంతాల నుండి ప్రజలు మన దగ్గరకు వస్తున్నారని, వారి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారుల కృషి చేయాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో24 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన గడువు వరకు వేచి చూడకుండా వీలైనంత తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణానికి భూమి పూజ



**ద్వారకాతిరుమల ,మేజర్ న్యూస్:** స్థానిక శాసనసభ్యులు మద్ది పాటి వెంకట రాజు ప్రత్యేక కృషితో మండ లంలోని రాజుపాలెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి సోమవారం ఉదయం భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన రాజుపాలెం సర్పంచ్ దేవరపల్లి నర్సమ్మ దేవి రాయుడు బాబు,ఈకార్య క్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరస్వామి చౌదరి, ఉప సర్పంచ్ మానికల వేములయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి హేమంత్,మాజీ సర్పంచ్ మణికాల బుల్లియ్య ,క్లస్టర్ ఇంచార్జ్ మనుబోలు యేసు రాజు,స్తానిక పంచాయతీ కార్యదర్శి, ఎన్ ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి చల్లని ఆశీస్సులు చిన్నారులపై ఉండాలి



కైకలూరు, మేజర్ న్యూస్, చదువుల తల్లి సరస్వతీదేవి తన చల్లని ఆశీస్సులను చిన్నారులందరికీ అందించాలని, అమ్మ దయతో చిన్నారులంతా మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని పలువురు పెద్దలు ఆకాంక్షించారు. కైకలూరు వైఎస్ఆర్ కాలనీ (కరకట్ట)లో విజయదుర్గ అమ్మవారి తృతీయ వార్షిక దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు చదువులతల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ పందిరిలో చిన్నారులతో సామూహిక సరస్వతి పూజ, కుంకుమార్చన నిర్వహించారు. అర్చకస్వామి యాజ్ఞికత్వంలో సుమారు 120మంది చిన్నారులు అమ్మ వారికి కుంకుమార్చన చేశారు. ఈ సం దర్భంగా చావలి శంకరశాస్త్రి, పైడిమర్రి మాల్యాద్రి, వెలివెల కృష్ణప్రణీత్, వర్ధన సూర్య, కడిమి శివబాబు, సూర్యప్రకాష్, జొన్నలగడ్డ నాగరాజు (సిటీకేబుల్ నాగరాజు), కత్తుల శ్యామలరావు కుమారుడు రామకోటేశ్వరరావు (పండు), ప్రసంగి శ్రీకాంత్, జి. రాధాకృష్ణ, పెద్ది సురేష్, కురెళ్ల కిషోర్, గుర్రం శ్యామ్, గూడవల్లి వెంకట పవన్ కుమార్, గంగుల రమేష్బాబు తదితరులు అందించిన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్, ఎరేజర్లను పూజలో పాల్గొన్న చిన్నారులకు అందించారు. అలాగే, నిత్య పూజల్లో భాగంగా పెద్ద సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొని అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. దాతల సాయంతో ప్రసాద వితరణ చేశారు.

## సరస్వతీ దేవి అలంకరణలో కుంకుళ్ళమ్మ



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం అమ్మవారు శ్వేత పద్మాన్ని ఆసనముగా అధిష్టించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి,సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. మూలా నక్షత్రం సందర్భంగా ఆలయంలోని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బైరవ స్వామి మాట్లాడుతూ అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను దూరం చేస్తుంది. త్రిశక్తి రూపంలో సరస్వతి మూడో శక్తి రూపం.సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత. ఈ తల్లిని ఆరాధించడం వల్ల బుద్ధి వికాసం విద్యా లాభం కలుగుతాయి అని ఆయన భక్తులకు వివరించారు.

## అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకు మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తణుకు నియోజకవర్గంలో వెంచేసిన పలువు అమ్మవారి దేవాలయాలను సోమవారం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. తణుకు మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసిన ఈశ్వరమ్మ, మండపాక యల్లారమ్మ, తణుకు ముత్యాలమ్మ తల్లి దేవాలయంతోపాటు దువ్వ గ్రామంలోని యల్లారమ్మ అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యే రాధాకృష్ణ దంపతులకు ఘనస్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు.

## సరస్వతీ దేవిగా వాసవిమాత



తాడేపల్లిగూడెం , మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత సరస్వతి దేవి గా విశేషాలంకారంలో, ఉత్సవ మూర్తిగా శ్రీ ధైర్యలక్ష్మి భక్తుల కు దర్శనమిచ్చారు. ఉదయం నుండి విశేష పూజలో భాగంగా ఉమా చంద్రశేఖర్ స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకములు కుంకుమార్చనలు ప్రతి దివస కళాపములు వైభవంగా నిర్వహించారు.

మహిళలు పెద్ద సంఖ్యలో సుహాసిని పూజలలో పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భవన నిర్మాణ,కార్మిక సంఘ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి నీ పూర్ణ కుంభంతో స్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించి,వేద పండితుల ఆశీర్వాదం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కొర్లేపర శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ పూర్వాధ్యక్షులు పలువురు డైరెక్టర్లు కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలు అందరికీ వైద్యం, ఆరోగ్యం అందాలి



పెనుమంట్ర,మేజర్న్యూస్ : ప్రజలు అందరికీ వైద్యం, ఆరోగ్యం అందాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని వైద్య–ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నదని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ వి. అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మండలం లోని ఆలమూరు, ఓడూరు గ్రామాల్లోని గ్రామీణ హెల్త్ సెంటర్ లలో స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా గర్భిణి స్త్రీలకు, వృద్ధులను బీపీ, షుగర్ వ్యాధులకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు.రొమ్ము క్యాన్సర్ ,గర్భస్త క్యాన్సర్ , నోటి క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ఓడూరు, 112 మంది పేషెంట్లు హాజరై వారికున్న రుగ్మతలకు సంబంధిత వైద్యాన్ని అందుకున్నారు. ఆలమూరు గ్రామంలో 104 మందికి ఓ పి చేశారు. ఈ కార్యక్రమంలో ఓడూరు గ్రామ సర్పంచ్ బి.రవికుమార్ ,ఉప సర్పంచ్ .సాయి రాజు, కూటమి నాయకులు కనీటి సంఘం ప్రెసిడెంట్ ఇందుకూరి నరసింహారాజు , వైద్య సిబ్బంది రుద్ర రాజు విజయ సీతారామరాజు, జె.నాగస్వప్న,ఆశాకార్యకర్తలు బి.మేరీ కుమారి,డి.చిట్టి మరియమ్మ,ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సి.ఐ.టి.యు.4 వ మహా సభలో నూతన కమిటీ ఎన్నిక



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలో సి.ఐ.టి.యు.4వ మహా సభ సోమవారం స్థానిక నాయకులు మాదాసు లక్ష్మణ రావు, గోగులమండ రామ లక్ష్మీ, సూర్య ప్రభ అధ్యక్షతన జరిగింది.
ఈ సభ లో సి.ఐ.టి.యు. మండల నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు కన్వీనర్గా నేతల చిత్ర రంజన్,కో కన్వీనర్ గా నార్నమల్లి ప్రశాంతి,మరో 15 మంది సభ్యులతో మండల కమిటీని ప్రకటించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సిఐటి నాయకులు సూర్నీడి వెంకటేశ్వరరావు, ఎం ఆంజనేయులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు కోడె శ్రీనివాస ప్రసాద్, కే. సుబ్బరాజు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు, గ్యాస్ సప్లై కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ శారద శరన్నవరాత్రి మహోత్సవాలలో మేయర్ దంపతులు



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక దక్షిణ దక్షిణపు వీధిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత జర పహారేశ్వర స్వామి స్వామి ఆలయం నందు వెలసియున్న శ్రీ మహిషాసురమర్దిని అమ్మవారిని మూలా నక్షత్రం రోజున మహా సరస్వతి దేవి అలంకారంలో నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమ చీర సారే సమర్పించగ ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల జయేంద్ర శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహాధికారి పెన్మాత్స వెంకటకృష్ణమరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

## వరల్డ్ హార్ట్ డే సందర్బంగా అవగాహన ర్యాలీ



పాలకొల్లు,మేజర్ న్యూస్: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా పాలకొల్లులోని మెడ్ యునైటెడ్ హాస్పిటల్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీ పాలకొల్లు బస్టాండ్ సెంటర్ నుండి పూలపల్లి మెడ్ యునైటెడ్ హాస్పిటల్ వరకూ పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా కార్డియాలజిస్ట్ ఉదయమోహన్ డాక్టర్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రతి మనిషి రోజుకు 45 నిమిషాలు నడక నడవాలని, శారీరక శ్రమ ఉన్నప్పుడు గుండె పదిలంగా పనిచేస్తుందని అన్నారు.ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ పెరగకుండా పరీక్షలు చేయించుకోవాలని, గుండె నొప్పిని గ్యాస్ నొప్పిగా భావించకుండా డాక్టర్ని సంప్రదించాలని అన్నారు,హృదయ సంబంధ వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం ప్రాముఖ్యతపై ప్రజలకు సందేశం అందించారు.

## భారీ అన్న సమారాధన



ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: మండలంలోని గుండుగొలను కుంట గ్రామ శివారులో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై విరాజిల్లుతున్న కండిగలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు ఆలయ ధర్మకర్త చిలుకూరి ధర్మారావు ఆధ్వర్యంలో వైభవ వేతముగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధ కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ గ్రామాలలో నుండి వచ్చిన 2వేల మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# వైసిపి డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : అన్యాయానికి గురవుతున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ మండలంలోని కామయ్యపాలెంలో పార్టీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలబడడం కోసం మీ ఫిర్యాదులను పొందుపరిచే విధంగా ఈ డిజిటల్ క్యూ ఆర్ కోడ్ లాంచ్ చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ప్రసాద్, జడ్పీటీసీ మల్లం వసంత్,జిల్లా కార్యదర్శి బోధ శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రాంపండు, వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీను, సెకండ్ వైస్ ఎంపీపీ ఉప్పల లలిత కుమారి, సున్నం సురేష్, కుంజ చిన్న రాముడు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బోడిక భోగేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ దొడ్డకుల నాగేశ్వరరావు, ఆకుల రవి, బొంతు వెంకట్, ములకాల బాబు, శివ, ప్రగడ నాగు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద అఖండ జ్యోతులతో గ్రామోత్సవం



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భవాని మాల ధారణ భక్తులు అఖండ జ్యోతులతో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. జీలుగుమిల్లిలోని శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ ధర్మకర్త మూర్తి రాజు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం నుండి రాత్రి 11 గంటల సమయం నుంచి గ్రామంలోని అన్ని దేవాలయాలకు భవానీ భక్తులు అఖండ జ్యోతులతో జై భవాని జై జై భవాని నామస్మరణతో పాదయాత్ర చేస్తూ ఆలయాలలో ఉన్న దేవతామూర్తులను దర్శించుకుంటూ గ్రామ ఊరు చివర కొలువై ఉన్న ముత్యాలమ్మ తల్లిని దర్శించి అఖండ జ్యోతి కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా ధర్మకర్త మూర్తి రాజు మాట్లాడుతూ శ్రీశ్రీ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని కోర్కెలు కోరితే తప్పక నెరవేరుతాయని ప్రసిద్ధి అని తెలిపారు. దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలతో ప్రత్యేక పూజలతో మహోన్నత శక్తితో భక్తులకు ముక్తిని ప్రసాదిస్తారని శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని కోర్కెలు తీర్చుకొని సుఖశాంతులతో ఉండాలని కోరారు. వీరితోపాటు అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలాధర్మరాజు భక్తులు పాల్గొన్నారు

## సొసైటీలో అందుబాటులో ఎరువులు : చైర్మన్ ప్రసాద్





పెదవేగి, మేజర్ న్యూస్ : సొసైటీలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొప్పాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కెవివివి ప్రసాద్ తెలిపారు. సోమవారం సొసైటీ ఆవరణలో మహాజన సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ కే వివి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున రైతులకు కావలసిన అన్ని రకాల విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దసరా పండుగ తరువాత సొసైటీ నుండి బంగారు నగల హామీపై రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నామని,లాకర్ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.సుమారు ఐదు కోట్ల రూపాయలు డిపాజిట్లతో 40 కోట్ల రూపాయలు టర్నోవర్ తో లాభదాయకంగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి వీరాస్వామి, కార్యదర్శి రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూసేకరణ తగదు





- వంకావారిగూడెంలో కాకుండా అటవీ భూముల్లో నిర్మించాలి
- రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు,ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ఏలూరు,మేజర్ న్యూస్: జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం తగదని, ప్రజలు, గిరిజనుల ఆమోదం లేకుండా సర్వే ప్రక్రియ ప్రారంభించడం అన్యాయమని, రెండు పంటలు పండే భూములు కాకుండా పంటలు సాగులో లేని భూముల్లో లేదా సమీప అటవీ భూముల్లో ఆయుధ డిపో ఏర్పాటు చేయాలని వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రజల ఆమోదం మేరకే ముందుకు వెళ్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. 30 యాక్ట్, 144 సెక్షన్లు అమలు చేసి పోలీసులు చేస్తున్న నిర్బంధ చర్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.రామ్మోహన్, బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సాలి రాజశేఖర్, గిరిజన సంఘం నాయకులు కారం దారయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ డాంగే తదితరులు మాట్లాడారు. జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో 1160 ఎకరాలు భూసేకరణ చేస్తున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటించారని అక్కడ ప్రజలు ఏమాత్రం ఈ భూ సేకరణను అంగీకరించడం లేదన్నారు. ప్రజల అంగీకారం లేకుండా సర్వే ప్రక్రియ ప్రారంభించడం తగదన్నారు. ప్రతిపాదిత వంకావారిగూడెంలో కాకుండా గిరిజనులకు, ప్రజలకు, రైతులకు ఇబ్బంది లేని వేరే ప్రాంతంలో ఆయుధ డిపో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యవహరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## జంగారెడ్డిగూడెంలో వీధి వ్యాపారులకు లోక కళ్యాణ మేళా



జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ : చిరు వ్యాపారులు వీధి వ్యాపారుల అభివృద్ధి సంక్షేమంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం, స్వానిధి లోన్ అందించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ తెలిపారు. రోటరీ కమ్యూనిటీ హాల్ లో సోమవారం లోక కళ్యాణ్ మేళాను ఏర్పాటు చేశారు. పిఎం స్వానిధి గతంలో వారి వ్యాపారాన్ని బట్టి రూ.10 వేలు,20 వేలు,50 వేలు విడత ద్వారా రుణాలు మంజూరు చేసేవారు. ఇప్పుడు ఎస్ యుఎల్ ఎం 2.0లో భాగంగా రూ.15 వేలు,20 వేలు,50 వేలు రుణాలు మంజూరు చేయటానికి ప్రభుత్వ మార్పులు చేసింది. ఈ మార్పులు వీధి వ్యాపారులకు తెలియపరచడానికిలోక కళ్యాణ్ మేళాను ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ ఐసిడి ఎస్ పి ఓ పి.బ్యాల ఎస్బి ఐ, చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు. పీఎం,స్వానిధి ఉపయోగాలను వివరించారు. డిజిటల్ విటరీసే ,సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అర్హులైన వీధి వ్యాపారులను గుర్తించి వారి లోన్ ప్రాసెస్ చేస్తున్నామని వివరించారు.

## శ్రీ జగదాంబ అమ్మవారికి జనసేన నేత రవికుమార్ దంపతుల పూజలు



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ జగదాంబ అమ్మ వారిని జనసేన జిల్లా కార్యదర్శి అధికార ప్రతినిధి గద్దమణుగు రవికుమార్ గీత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణ ధర్మకర్తలుగా తమ కుటుంబానికి జగదాంబ అమ్మవారు ఇలవేల్పు అని పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం సరస్వతి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం కోరుతూ వినతి పత్రం



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : జీలుగుమిల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు కోర్సా పోచమ్మ పై తక్షణం అవిశ్వాస తీర్మానం కోరుతూ సోమవారం ఆరుగురు ఎంపీటీసీలు ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ తక్షణం సమావేశం నిర్వహించి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని తామంతా తీర్మానించినట్లు తాటా కులగూడెం ఎంపీటీసీ సున్నం సురేష్ తెలిపారు. ఈ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరినవారిలో ఉప్పల లలిత కుమారిపి.నాగమణి, కేసుధారాణి, ఎం వెంకటలక్ష్మి,సోమగాని శ్రీనివాసరావు ఉన్నారు.

## అంబికా దేవి ఆశీస్సులతో సుఖ సంతోషాలు ఉండాలి



ఏలూరు,మేజర్ న్యూస్ : అంబికా దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆకాంక్షించారు. సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అంబికా దేవి ఆలయంలో దసరా నవరాత్రుల సందర్భంగా సోమవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ,అంబికా రాజా,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో ధూప,దీప, నైవేద్యాలు - భక్తులతో కళ కళలాడాలి




- రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలంలో గొల్లపల్లి గ్రామంలో సోమవారం శ్రీరఘునాథ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ వరుగునీలిమ, మరో పదిమంది సభ్యులు చేత రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రమాణ స్వీకారం చేయించారు.ముందుగా ఆలయ నూతన ధర్మకర్త మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. శ్రీరఘునాథ స్వామి వారిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థప్రసాదాలను అందజేసి,స్వామివారి ఫోటో జ్ఞాపకను అందించి,ఆలయ ప్రధానఅర్చకులుమంత్రికిఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కలకలలాడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.

ఆలయం అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు.భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు, దేవాలయ ఇవో నల్లూరి సతీష్ కుమార్,ఆలయ కమిటీ నూతన చైర్మన్, సభ్యులు,వారి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు, కూటమి నాయకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండె సంరక్షణకు జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు

- వాక్ మార్థాన్ ర్యాలీలో జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్




**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ఆశ్రం వైద్య కళాశాల ఆధ్వర్యంలో జూటు మిల్లు ప్రాంతం నుండి పాత బస్టాండ్ వరకు వాక్ మార్థాన్ కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పాల్గొని వాక్ మార్థాన్ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గుండె ఆరోగ్యం,శ్రేయస్సుకు కీలకం.మన జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రం హాస్పిటల్ సి.ఇ.ఓ డా.హనుమంతరావు, గ్రూప్ సి.ఓ.ఓ రాజు రాజన్, మెడికల్ సూపరింటెండెండ్ డా.శాంతయ్య, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.హరీష్ గౌతమ్ , వైస్ ప్రిన్సిపల్ డా. వేణుగోపాల్ రాజు, కార్డియాలజిస్టు డా.శంకర్రావు, కార్డియాక్ సర్జన్ డా. బి. ప్రశాంత్, నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ క్రిష్టోఫర్, డి.ఎస్.పి శ్రావణ్ కుమార్,పోలీస్ సిబ్బంది,హాస్పిటల్ సిబ్బంది,వైద్యులు వైద్యేతర సిబ్బంది,వాకర్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ ఎస్ఎం అక్బర్,ఐఎంఆర్ మోహనరావు,ఎన్ జగదీష్ న్,గిరీష్,ఏ ఎస్ ఆర్ స్టేడియం వాకర్స్ అధ్యక్షులు పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు,సభ్యులు,ఇండోర్ స్టేడియం వాకర్స్, ప్రశాంతి వాకర్స్, బృందావనం వర్కర్స్,శుభోదయం వాకర్స్,సి ఆర్ ఆర్ వర్కర్స్,సత్రంపాడు వాకర్స్ తదితర వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఫలితాలలో ప్రతిభ కనబరచిన రమ్యశ్రీకి కలెక్టర్ ,జేసి అభినందనలు




పెనుమంట్ర, మేజర్ న్యూస్ : ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో టీజీటీ ఇంగ్లీష్ విభాగంలో స్టేట్ ప్రథమ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ –జిల్లా సెకండ్ ర్యాంక్, పీజీటీ ఇంగ్లీష్(జోన్ –2)లో 4వ ర్యాంక్ సాధించిన మండలంలోని మార్టేరు కు చెందినవెలగల రమ్యశ్రీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా డిఈఓ ఈ. నారాయణ అభినందించారు. సోమవారం మర్యాద పూర్వకంగా కలెక్టర్ ఛాంబర్‌లో కలిసిన రమ్యశ్రీ డి ఎస్సి లో సాధించిన విజయాలు అన్నీ విద్యార్థులను తీర్చి దిద్దడంలో చూపాలని వారు అన్నారు.

# పుస్తకాలు పంపిణీ చేసిన 'దేశం' నేత నాయుడు



నరసాపురం,మేజర్‌న్యూస్ : అమెరికా నుండి ఆదివారం రాత్రి నరసాపురం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు సోమవారం బిజీ బిజీగా గడపారు. దసరా ఉత్సవాలు జరుగుతూ ఉండటంతో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.కూటమి తరుపున నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. స్థానిక లాకు పేటలో గుడాల నాని ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని పొత్తూరి రామరాజు తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడవ వార్డులో పుంతల ముసలమ్మ ఆలయం దగ్గర జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. జీఎస్టీ తగ్గించిన తర్వాత వ్యాపారులు, లబ్ధిదారులకు చేకూరిన లబ్దిపై పట్టణములో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొగల్తూరులో నడివీది ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నాయుడు పాల్గొన్నారు. రాత్రి 13వ వార్డులో వలవల విజయ్ ఏర్పాటు చేసిన సరస్వతీ పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు నోటు పుస్తకాలను నాయుడు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర్ నాయుడు, మల్లాడి మూర్తి, మౌలాలి, ముస్కోడి రవి, గుగ్గిల బుజ్జి, రేవు పద్మారావు, చామకూరి శ్రీనివాస్, నందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ - రూ.97.40 కోట్లు విడుదల



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ అక్టోబర్ 1న చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సెప్టెంబర్ 30న పండుగ సెలవు దినం అయినందున ఒకరోజు ముందుగానే పింఛన్ల మొత్తాలను బ్యాంకుల నుండి డ్రా చేసి సిద్ధం చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 1న పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, సంబంధిత సిబ్బంది అక్టోబర్ 1 ఉదయం నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 24 రకాల పింఛన్లకు సంబంధించి 2,26,127 మంది లబ్ధిదారులకు రూ.97,40,46,500 మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

# సాయం చేసే చేతులు మిన్న : విప్ 'బొలిశెట్టి '



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : జీఎస్టీ సంస్కరణలలో భాగంగా మహిళ సాధికారతకు భరోసా ఇవ్వాలనే సదుద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం రోజువారి ఉపయోగించే వివిధ రకాల వస్తువులు పై జీఎస్టీ 0శాతం లేదా ఐదు శాతం శాతానికి తగ్గించిన నేపథ్యంలో సోమవారం సీతారాంపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగల్భాలు పలికే నోటికన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నినాదం తో కూటమి ప్రభుత్వ నాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యేసుబాబు మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ పురపాలక సంఘ సిబ్బంది పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రెసిడెంట్ గుండుమోగుల పద్మప్రియ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, పాలూరి వెంకటేశ్వరరావు, గుండుమోగుల సురేష్, అడ్డగర్ల సూరి, నీలపాల దినేష్ చాపల రమేష్, పైబోయిన వెంకటరామయ్య అడబాల మురళీ, బైనపాలెపు ముఖేష్, దంగేటి సత్యనారాయణ, యర్రంశెట్టి శ్రీను కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండె ఆపరేషన్‌కు రూ.10వేలు అందించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న చిన్నారి ప్రవళిక కుటుంబానికి చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా10 వేలు ఆర్థిక సహాయం చేసిన పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు. కొయ్యలగూడెం మండలం చొప్ప రామన్నగూడెం గ్రామానికి చెందిన చిన్నారి ప్రవళికకు ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకోవడంతో చిన్నారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం బర్రింకలపాడు క్యాం పు కార్యాలయంలో చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపా యల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రత్యేకంగా పిల్లల భవిష్యత్తు తనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి అవసరం ఉంటే తాను ఎల్లప్పుడూ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటాను అని అన్నారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని బాలరాజు ఆకాంక్షించారు. తన కుటుంబ దుస్థితిని తెలుసుకుని ఆర్థిక సహాయం చేసిన శాసనసభ్యులు బాలరాజును చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.